**గౌరవనీయ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి ఎ.శంకర్ నారాయణ**

**సి.యం.ఏ.నెంబరు.671/2016**

**తీర్పు:(తీర్పు రాసి వెలువరించినవారు గౌరవనీయ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి)**

విషయం మధ్యంతర దశలో లిస్టింగ్ కు తీసుకువచ్చినప్పటికి, ఇరువురు న్యాయవాదుల సమ్మతితో సివిల్ మిస్లేనియస్ అప్పీలు విచారణ అంతిమంగా చేపట్టి పరిష్కరించడమైనది.

భువనగిరి ఐదో అదనపు జిల్లా జడ్జి ఐ.ఏ. నెంబరు.225/2013 (ఓ.యస్.నెం.50/2013) 08-07-2014న జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ సి.యం.ఏ. దాఖలైంది.

అప్పీలుదారులు తరపున విద్యావంతుడైన న్యాయవాది మిస్టర్ ఆంథోని రెడ్డి మరియు ప్రతివాదుల తరపున విద్యావంతుడైన న్యాయవాది మిస్టర్ దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి వాదనలను విన్నాము.

అప్పీలుదారులు పలు పరిహారాలను కోరుతూ పైన పేర్కొన్న దావాను దాఖలు చేశారు. దావా పెండింగ్ లో ఉండగా, పిటిషన్ 'సి' మరియు 'డి' దావా షెడ్యూలు ఆస్తులను అన్యాక్రాంత మొనరించడం గాని/ తనఖా పెట్టడం గాని చేయకుండా రెండో ప్రతివాదిని నిరోధించాల్సిందిగా మధ్యంతర ఉత్తర్వులు వెలువరించాల్సిందిగా అభ్యర్థిస్తూ వాళ్లు సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908 (సిపిసి)లోని ఆర్డర్XXXIX, రూల్స్ 1 మరియు 2

కింద ఐ.ఏ.నెంబరు.225/2013 ను దాఖలు చేశారు. సదరు దరఖాస్తును దిగువ కోర్టు వివరణాత్మక ఉత్తర్వులతో కొట్టివేసింది.

ఇరు పక్షాల వాదనలను విని 'రికార్డులను పరిశీలించిన తర్వాత, కక్షిదారుల వివాద స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, దిగువ కోర్టు ఇంజక్షన్ ఉత్తర్వు మంజూరీ నిరాకరించడం స బబేనని మేము భావిస్తున్నాము.

అప్పీలు దారులు దావాలో నెగ్గినప్పటికీ, ఏ అన్యాక్రాంతాలు జరిపినా అవి ఆస్తి బదలాయింపు చట్టం 1882లోని సెక్షన్ 52వ నిబంధనలకు లోబడి ఉంటాయి మరియు కొనుగోలు దారునకు గాని లేక బదిలీ దారునకు గాని బదలాయింపు జరిగిన ఆస్తుల పైన ఎలాంటి హక్కు లభించదు.అందువల్ల, దిగువ కోర్టు ఉత్తర్వులలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని మేము భావిస్తున్నాము.

తదనుసారం, సి.యం.ఏ కొట్టి వేయడమైనది

సి.యం.ఏ. కొట్టి వేయబడిన నేపథ్యంలో మధ్యంతర ఉత్తర్వుల కోసం అప్పీలుదారులు దాఖలు చేసిన సి.యం.ఏ.యం.పి.నెం.671/2016 నిరుపయోగమైనదిగా పరిగణిస్తూ యధాప్రకారం తీర్పు చేయడమైనది.

**(సి. వి. నాగార్జున రెడ్డి, న్యాయమూర్తి)**

**(ఎ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి)**

**తేదీ:20 సెప్టెంబర్, 2016**